నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

07 జులై 2025 పేజీలు : 08



# 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం



- మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పునఃప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం
- పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యమన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- పేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ సిద్ధం చేయడం ఓ చరిత్ర
- వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్
- మంత్రి నారాయణ పేరు చరిత్రపుటల్లో నిలిచిపోతుంది :
- మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి
- వీఆర్ హైస్కూల్‌ను దేశంలోనే రోల్ మోడల్‌గా చేయడం నాన్న సంకల్పం
- మంత్రి కుమార్తె షరణి
- వీఆర్ హైస్కూల్లో ప్రారంభోత్సవానికి శరవేగంగా జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

నెల్లూరులో అత్యద్భుతంగా అధునాతన టెక్నాలజీతో రూపుదిద్దుకున్న వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. సోమవారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు జరుగుతున్న ప్రారంభోత్సవ పనులను తన కుమార్తె షరణితో కలిసి మంత్రి నారాయణ ఆదివారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు వీఆర్ హైస్కూల్‌ను పరిశీలించి మంత్రి నారాయణ కమిట్మెంట్ పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. 1875లో వీఆర్ హైస్కూల్‌ని ప్రారంభించారన్నారు. తన విద్యాభ్యాసం ఇక్కడే జరిగిందని గుర్తు చేసుకున్నారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్‌ని వైఎస్సార్సీపీ మూసేసిందని మండిపడ్డారు. శిథిలావస్థకు చేరిన స్కూల్‌ని చూసి బాధపడ్డానన్నారు. పూర్వవైభవం కల్పించాలని అప్పుడే సంకల్పించానన్నారు. ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుమతి తీసుకొన్నానని తెలిపారు. ఎస్సీసీ, నారాయణ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో -మిగతా 2లో

## వెంకటేశ్వర్లుకు విద్యావకాశం కల్పిస్తాం

- కమిషనర్ వైఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురానికి చెందిన బాలుడు వెంకటేశ్వర్లు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో యాచక వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నాడని, వీఆర్ పాఠశాలలో అతనికి విద్యావకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. వీఆర్ పాఠశాల ప్రాంగణంలో బాలుడు వెంకటేశ్వర్లుతో కలిసి కమిషనర్ ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థిగా వెంకటేశ్వర్లుకు అవసరమైన పాఠశాలకు సంబంధించిన బ్యాగ్, పుస్తకాలు, ఇతర సామాగ్రిని కమిషనర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితం వెంకటేశ్వర్లు, అతని మిత్రుడు -మిగతా 2లో



## అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన



- ఏడాదిలో 80 శాతం హామీలు అమలు చేశాం
- ప్రజలతో మమేకం కండి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించండి
- కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం
- మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా 16 వేల 347 మంది టీచర్స్ రిక్రూట్ చేసుకుంటున్నాం
- మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- 'సుపరిపాలన తొలి అడుగు'లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

వివరాలు 8లో

## తొలిరోజే.. కిటకిట

- అత్యంత వైభవంగా బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ
- తెల్లవారుజామునుంచే పోటెత్తిన భక్తులు
- స్వర్ణాల చెరువులో కోర్కెలు తీర్చే విధంగా రొట్టెలు పంచుకుంటున్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు
- మతసామరస్యంతో పరిఢవిల్లుతున్న దర్గా ప్రాంగణం
- నేడు పాల్గొననున్న మంత్రులు నారా లోకేష్, ఎండి ఫరూక్







నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

**నెల్లూరులోని బారా షాహిద్ దర్గాలో రొట్టెల పండుగ ఆదివారం ప్రారంభమైంది. తొలిరోజే భక్తులు పోటెత్తడంతో దర్గా ప్రాంగణమంతా కిటకిటలాడింది. దర్గాకు తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్యూ కట్టారు. వేడుకల్లో భాగంగా సోమవారం మంత్రులు నారా లోకేశ్, ఎండీ ఫరూక్ పాల్గొననున్నారు.**

మొదటిరోజు ఆదివారం రొట్టెల పండుగకు భక్తులు పోటెత్తారు. ఆంధ్ర రాష్ట్రం నుండే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుంచి ఒక రోజు ముందుగానే భారీగా భక్తులు విచ్చేశారు. భక్తిశ్రద్ధలతో స్వర్ణాల చెరువు ఘాటు వద్ద భక్తులు రొట్టెలు మార్చుకున్నారు. జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. దర్గాలో విస్తృతమైన ఏర్పాట్ల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. రొట్టెల పండుగకు వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు పరిశుభ్రమైన -మిగతా 2లో

# తెలుగుభాషను పరిరక్షించండి

## చలో కర్నూల్ : పాతూరి అన్నపూర్ణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు భాషను పరిరక్షించేందుకు కర్నూలులో ఈనెల 12, 13న ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి తెలుగు భాష పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నెల్లూరు టౌన్ హాల్ కళావేదికపై నెల్లూరు జిల్లా రచయితల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో హిందీ, బెంగాల్, తమిళం, మలయాళం, మరాఠీ భాషలే మిగిలిపోయి మిగతా మాతృభాషలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ఆ ప్రమాదాన్ని గుర్తించి తెలుగు భాషను పరిరక్షించేందుకు కర్నూల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రతి ఒక్కరు వెళ్లాలని ఆమె కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, మండలి బుద్ధ ప్రసాద్, రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, విరపు బాలసుబ్రమణ్యం, టీజీ వెంకటేష్ వంటి ఎందరో ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు విద్యార్థులు, రచయితలు, కవులు, కళాకారులు అందరూ ముందుకు రావాలన్నారు. అందుకు సంబంధించిన బ్రోచర్లు ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తన్నీరు శశికళ, ములుగు లక్ష్మి, మోహన్ రాజు, శ్రీమన్నారాయణ, టి.శ్రీనివాసులు, సయ్యద్ నజమ, డాక్టర్ ఉప్పు జయభారతి, సందడి అరుణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు వంద మంది రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 6 నుంచి 10వ తేదీ వరకు బారా షాహిద్ దర్గాలో నిర్వహిస్తున్న రొట్టెల పండుగ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రథమ చికిత్సా శిబిరం, అంబులెన్స్ సర్వీసెస్, యూత్ రెడ్ క్రాస్, విపత్తుల నివారణ కార్యక్రమాలను 100 మంది రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సేవకుల సహకారాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఐదు రోజులు దర్గాలో రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ వారు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, వివిధ ఘాట్లలో రొట్టెల పండుగ జరుపుకోవడానికి వచ్చిన వృద్ధులకు, వికలాంగులకు రెడ్‌క్రాస్ సేవకులు సహాయ సహకారాలను అందిస్తారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఐఆర్‌సీఎస్ సిబ్బంది, పీఎంపీ, ఆర్‌ఎంపీ సభ్యులు, డీకేడబ్ల్యూ కాలేజీ, కృష్ణచైతన్య కాలేజీ స్టూడెంట్స్ సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి మాజీ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యం, ఐఆర్‌సీఎస్ ఎంసీ మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్, ఏఓ సిహెచ్ చంద్రశేఖర్, జీజీహెచ్ దంత వైద్యులు డాక్టర్ ఎంబెటి శ్రీకాంత్, జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఆర్‌ఎంపీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, యూత్ రెడ్‌క్రాస్ మెంబర్ కన్యాకుమారి, స్వాతి, వైష్ణవి, విష్ణు, జాకబ్, శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునస్వామి దేవస్థానం సందర్శించిన ప్రత్యేక న్యాయమూర్తి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని జొన్నవాడ క్షేత్రం మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానాన్ని నెల్లూరు జిల్లా ప్రిన్సిపల్, ప్రత్యేక న్యాయమూర్తి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆలయ మర్యాదలతో అతిథు లకు స్వాగతం పలికారు. అనంతరం అతిథులు ఆలయ ప్రదక్షి ణం చేసి శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చ కులు అతిధిలు గోత్రనామాలతో మల్లికార్జునస్వామి వారికి సహస్ర నామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థాన కార్యనిర్వహణాధికారి అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, శ్రీవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

# వెంకటేశ్వర్లుకు విద్యావకాశం కల్పిస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

పెంచలయ్యతో కలిసి వీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో తనను నేరుగా కలుసుకొని వీఆర్ పాఠశాలలో విద్యార్థులుగా తమను చేర్చుకోమని ప్రాధాయపడ్డారని కమిషనర్ గుర్తు చేశారు. బాలురి అభ్యర్థన మేరకు పాఠశాలలో వారికి చదువుకునే అవకాశం కల్పించి వీఆర్ విద్యాసంస్థల స్థాపన లక్ష్యాన్ని చేరుకోవడంలో సఫలీకృతం కాబోతున్నామని కమిషనర్ ఆకాంక్షించారు. పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సూచనల మేరకు నగరవ్యాప్తంగా యాచక వృత్తిలో ఉన్న ఇలాంటి చిన్నారులను గుర్తించి వారికి అన్ని వసతులతో వీఆర్ పాఠశాలలో ప్రవేశం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## తొలిరోజే కిటకిట

*(మొదటి పేజీ తరువాయి)*

వాతావరణం కల్పించేందుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. పరిశుభ్రతకు పెద్దపేట వేస్తూ నిరంతరం దర్గా పరిసరాలను కార్మికులు శుభ్రం చేస్తున్నారు. స్వర్ణాల చెరువు ఘాట్ పరిసరాలు, జల్లు స్నానాలు, మరుగుదొడ్ల వద్ద ఎప్పటికప్పుడు మున్సిపల్ కార్మికులు, అధికారులు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. రొట్టెల పండుగలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లల్లో నిరంతరాయంగా భక్తులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది వైద్యసేవలు 24/7 అందిస్తున్నారు. దర్గాలో తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులు, మహిళలను ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్ ద్వారా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది అనౌన్స్‌మెంట్ చేస్తూ వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు.





తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుకు రేణిగుంట విమానాశ్రయంలో సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వాగతం పలికారు.
– నెల్లూరు, మేజర్‌న్యూస్ :

# 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆధునీకరణ పనులు ప్రారంభించామని చెప్పారు. నా కూతురు షరణి, ఎన్సీసీ సిబ్బంది స్కూల్‌ని అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. పేద పిల్లల కోసం డిజిటల్ విద్యను సిద్ధం చేశారన్నారు. ఈ క్రమంలో వీఆర్ హైస్కూల్‌లో సీటు కోసం ఐదు వేల మంది దరఖాస్తు చేశారని చెప్పారు. ఒకేరోజులో 1050 మంది నిరుపేద పిల్లలకు సీట్లు కేటాయించామన్నారు. రవాణా కోసం పది బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచితంగా ఇస్తామన్నారు. ప్రభుత్వం రెండు జతల యూనిఫారం ఇస్తుందని, దానికి తోడుగా నారాయణ సంస్థల నుంచి నాలుగు జతలు ఇస్తున్నామని మంత్రి తెలియజేశారు. దగ్గరలో ఉన్న హైస్కూల్ పిల్లలకు సైకిల్ కూడా ఉచితంగా ఇస్తామన్నారు. నెల్లూరులో ఉన్న అన్ని స్కూల్స్‌ని నాలుగేళ్లలో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని మాటిచ్చారు. ఈ క్రమంలో డీఎస్ఆర్ కంస్ట్రక్షన్ కంపెనీ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు రెండు స్కూల్స్ దత్తత తీసుకొన్నారని తెలిపారు. సంతపేట మోడల్ స్కూల్ గుంటబడిలో పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికల్లా 14 హైస్కూల్స్‌ని ఆధునీకరిస్తామని తెలిపారు. అడగగానే అనుమతిచ్చి, సిబ్బందిని కేటాయించిన మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకి వీఆర్సీ ఓ నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఇలా ఉంటుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. వీఆర్సీని చూస్తే ఇలాంటి స్కూల్‌లో మేము చదవలేకపోయామని అసూయ వేస్తోందన్నారు. వీఆర్సీ కోసం మంత్రి చేసిన కృషి కళ్ళముందు సాక్షాత్కరిస్తోందని తెలియజేశారు. పేదపిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ సిద్ధం చేయటం ఓ చరిత్ర అని కొనియాడారు. మంత్రి నారాయణ సంకల్పం నెల్లూరులోని నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకి బాటలు వేస్తుందన్నారు. మంత్రి నారాయణ ప్రేరేపణతో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొనేందుకు మార్గదర్శకులు ముందుకు వస్తున్నారని తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. వీఆర్ హైస్కూల్‌ని అద్భుతంగా తీర్చిదిద్దిన మంత్రికి అభినందనలు తెలిపారు. పేదపిల్లల కోసం మంత్రి నారాయణ సంకల్పం చాలా గొప్పదని కొనియాడారు. తండ్రి తలపెట్టిన మహాయజ్ఞంలో పాలు పంచుకున్న షరణికి అభినందనలు తెలియజేశారు. కార్పొరేట్ స్కూల్స్‌ని తలదన్నేలా వీఆర్సీని తీర్చిదిద్దారని అభినందించారు. తరగతి గదులు అద్భుతంగా సిద్ధం చేసారన్నారు. మంత్రి తీసుకొన్న నిర్ణయం శాశ్వతమైందని కొనియాడారు. దీంతో మంత్రి నారాయణ పేరు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు.



పొంగూరు షరణి మాట్లాడుతూ.. వీఆర్ హైస్కూల్‌ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం ప్రారంభిస్తారన్నారు. వీఆర్ హైస్కూల్‌ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని నాన్న సంకల్పించారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ సిద్ధమైందన్నారు. నాన్న కల సాకారం అయిందని తెలిపారు. అందరికీ అవకాశం కల్పించలేకపోయామని చెప్పారు. ఒకే రోజులోనే అడ్మిషన్‌లు పూర్తయ్యాయని తెలిపారు. పిల్లలని ఆకర్షించే విధంగా అధునాతన క్రీడా పరికరాలు ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌లోని కరికులం ఇక్కడ అమలు చేస్తున్నామని తెలిపారు. స్కూల్ ఆధునికరణలో నా భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు నన్నే సాహెబ్, ప్రిన్సిపాల్ వెంకట్రావ్, ఎంఈఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో డాక్టర్స్ డే సందర్భంగా ఐఎంఏ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్‌క్రాస్ భవనం పై ఉదయం 9 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి కావలి పట్టణ, పరిసర ప్రాంత మహిళలు సుమారు 250మంది పాల్గొన్నారు. వీరికి సీబీఈ, ఏమోగ్రఫీ, పాప్స్మర్, బయాప్సీ వంటి పక్షులు ఉచితంగా నిర్వహించారు వీటి విలువ సుమారు 5000 రూపాయలు ఉంటుందని తెలిపారు. ముందుగా రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మి ఎండీ నెల్లూరు వారు హాజరైనవారికి అవగాహన సదస్సును నిర్వహించారు. స్త్రీ లలో క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలు తొలిదశలోనే వాటిని ఏ విధంగా గుర్తించి, సకాలంలో పరీక్షలు చేయడం ద్వారా వారికి కలిగే లాభాలు మరియు పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఉచిత వైద్య శిబిరం కి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలు క్యాన్సర్ భారి నుండి రక్షించే దిశగా ఇంత పెద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించడం కావలి ఐఎంఏ డాక్టర్ల సమాజంలో ప్రజల పట్ల వారి సేవలు ఏ విధంగా అంకిత భావంతో పని చేస్తున్నారో వారి సేవలను కొనియాడారు. అలాగే ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కే..సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై ఉచితంగా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు, డాక్టర్లు ఇచ్చిన సలహాలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, కోశాధికారి డాక్టర్ శివప్రసాద్, క్యాంప్ కన్వీనర్ డాక్టర్ నల్లి పద్మ ఐఎంఏ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా, పింక్ మిషన్ ఐఎంఏ కావలి ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారాణి, కావలి పట్టణంలోని పలు గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, డాక్టర్ వెన్నెల రేడియాలజిస్ట్, హైదరాబాద్ చెందిన ప్రముఖ రేడియాలజిస్టులు, డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సూపరిపాలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఈ ఏడాది లో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించి తొలి అడుగు వేసిందని ఆత్మకూరు మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి, బట్టేపాడు ఎంపిటిసి మెంబర్ డాక్టర్ తుమాటి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తూమాటి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బట్టే పాడు గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయన టిడిపి నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికెళ్లి కరపత్రాలు అందచేశారు. ఈ ఏడాదిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమలుచేసిన పెన్షన్ల పెంపు, మెగా డీఎస్ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం తదితరాలు, త్వరలో అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణసౌకర్యం, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, రోడ్ల నిర్మాణం గురించి, ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సాధిస్తున్న అభివృద్ధి గురించి శశిధర్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బట్టే పాడు సర్పంచ్ చెరుకూరి చిన చెంచయ్య, ఉప సర్పంచ్ వాసిపల్లి మురళి రెడ్డి, కటారి నాగ వర్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటాచలం జియో బీపీ బంక్‌కు 5 ఏళ్లు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం సరస్వతి నగరంలో జియో బీపీ యాక్టివ్ పెట్రోల్ బంక్ 5వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ అభిలాష్ మాట్లాడుతూ.. యాక్టివ్ టెక్నాలజీతో ఇంధన వినియోగదారులకు మైలేజీ ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహించారు.



# నిరంతరాయంగా విద్యుత్ సేవలు

● దర్గా నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** రొట్టెల పండుగ సందర్భంగా విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్య పరిస్థితులు ఎదురు కాకుండా ముందస్తు ఏర్పాట్లతో నిరంతర విద్యుత్ సరఫరాకు పెద్ద పీట వేశామని దర్గా నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర తెలిపారు. ఆదివారం బారా షాహిద్ దర్గాలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ స్టాల్ నందు నిరంతర విద్యుత్ సరఫరాను పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే ఎంఆర్‌టీ విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ టీం దర్గాలో ఉన్న ప్రతి ఒక్క షాప్‌ను సందర్శించి వైరింగ్ ఎలా ఇచ్చారో జాయింట్స్ ఏమైనా ఉన్నాయో అతుకులు ఏమైనా ఉన్నాయో అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పనిచేస్తున్నారని ప్రత్యేక స్టాల్ నుండి టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మన్నేపల్లి శ్రీధర్ సారథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## ఫారెస్ట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా సరిహద్దుల ప్రాంతమైన కూటలమర్రి అటవీ ప్రాంతాన్ని అకస్మిక తనిఖీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్వర్జేట్ ఆఫ్ ఫారెస్ట్ ఏకే నాయక్ సందర్శించారు. ఏకే నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. మూడు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాలలో నివసించే జంతువుల తాగు నీరు, వాటి రక్షణ ఏర్పాట్లు, ఎంతో విలువైన సహజ సిద్ధంగా ఈ ప్రాంతంలో దొరికే ఎర్రచందనం చెట్లు సంరక్షణ మొదలైన విషయాల పైన అటవీశాఖ అధికారులు ఏఏ చర్యలు తీసుకుంటున్నారు. ఎటువంటి పద్ధతులను అవలంబిస్తున్నారు ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలని రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఫారెస్ట్ అధికారి మహబూబ్ బాషా, రాపూరు రేంజర్ రవీంద్రబాబు, అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# 9న జాతీయ సార్వత్రిక సమ్మె

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వామపక్ష అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ జాతీయ స్థాయిలో సార్వత్రిక సమ్మె నిర్వహించేలా నిర్ణయించారు. ఈ మేరకు ఆత్మకూరులో కూడా సమాయాత్తమవుతున్నారు. పలు డిమాండ్లతో వారు సమ్మె నిర్వహించ తలపెట్టారు. కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిరకాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదని, అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం రూ.9వేలు చెల్లించాలని, వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలని, ఎన్‌పీయుపీఎస్‌ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలని, పీఎఫ్, బోనస్‌పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలని, గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలని, దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలని, సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఓ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలని, ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలని, వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలని, జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలని, ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలని. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలన్నారు. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలని. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని. పంటల బీమాను ప్రవేశపెట్టాలని. రుణ బాధ్యతను రద్దు చేయాలని, కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2022ని రద్దు చేయాలని, విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలని. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, సంవత్సరానికి 200రోజుల ఉపాధి హామీ ఇవ్వాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, అందరికీ ఉచిత విద్యను అందించాలని. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలని. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ఆర్ఎ) కఠినంగా అమలు చేయాలని. జీవ వైవిధ్య చట్టం, 2023 అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని, అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నిటినీ తొలగించాలని, తద్వారా అటవీ భూమిని రక్షించాలని, భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని, ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలని, ఇంటి పనివారికి ఐఎల్ఓ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలని, బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బునుసేకరించాలని, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బ తీసే, దేశ సమాఖ్య రక్షణను దెబ్బ తీసే చర్యలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్న డిమాండ్లతో ఈ సార్వత్రిక సమ్మె తలపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, అసంఘటిత రంగాలలో వారంతా ఈ సమ్మెలో పాల్గొనాలని వారు

# అత్యంత వైభవంగా.. బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ







**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మొదటిరోజు ఆదివారం రొట్టెల పండుగకు భక్తులు పోటెత్తారు.ఆంధ్ర రాష్ట్రం నుండే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు, సూదూర ప్రాంతాల నుంచి ఒక రోజు ముందుగానే భారీగా విచ్చేసిన భక్తులు. భక్తిశ్రద్ధలతో స్వర్ణాల చెరువు ఘాటు వద్ద రొట్టెలు మార్చుకున్న భక్తజనం. పటిష్ట ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, దర్గాలో విస్తృతమైన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు. రొట్టెల పండుగకు వేలాదిగా తరలివస్తున్న భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు.పరిశుభ్రతకు పెద్దపేట వేస్తూ నిరంతరం దర్గా పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు. స్వర్ణాల చెరువు ఘాట్ పరిసరాలు, జల్లు స్నానాలు, మరుగుదొడ్ల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న మున్సిపల్ కార్మికులు, అధికారులు. రొట్టెల పండుగలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లల్లో నిరంతరాయంగా భక్తులకు వైద్యసేవలు 24/7 వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది. దర్గాలో తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులు, మహిళలను ఎప్పటికప్పుడు అనౌన్స్మెంట్ ద్వారా తమ కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది అనౌన్స్మెంట్ ద్వారా భక్తులను అప్రమత్తం చేస్తున్న సిబ్బంది.



# ఇచ్చిన మాటకు కట్టుబడేది కూటమి ప్రభుత్వం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడేది తమ కూటమి ప్రభుత్వమని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో పట్టణంలోని 4వ వార్డులో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో అతిధిగా తుమ్మల చంద్రారెడ్డి పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం నాయకులతో ఆయన ఇంటింటికెళ్లి ప్రజలతో మాట్లాడారు. కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా, ఏదేని సమస్యలు ఉన్నాయా అని చంద్రారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల ప్రసంగిస్తూ తెలుగుదేశం, జనసేన, బీజెపిల కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలమేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్స్ పెంచి పంపిణీ చేసామన్నారు. మెగా డీఎస్సీ విడుదల చేసామని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, తల్లికి వందనం నగదు ఇచ్చామని, ఈ నెలలో రైతులకు అన్నదాతా సుఖీభవ ఇవ్వనున్నామని, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించనున్నామని చంద్రారెడ్డి తెలిపారు. ఆడబిడ్డ నిధి తదితరాలు కూడా త్వరలో ఇస్తామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం వలన ఆర్థిక సంక్షోభం ఏర్పడగా అనుభవం కలిగిన ముఖ్యమంత్రి పరిస్థితిని గాడిన పెడుతూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పనులు చేస్తున్నారని, రోడ్లు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అపార అనుభవం కలిగిన రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆత్మకూరులో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని వివరించారు. ఈ ఏడాదిలోనే ప్రజలకు సుపరిపాలన అందించి తొలిఅడుగు వేసామని, రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో అనూహ్యంగా అభివృద్ధి, సంక్షేమం సాధిస్తామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి అధ్యక్షుడు కాపా వెంకట సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి దాసరి మధు సూదన రావు, నాయకులు చింతల ఈశ్వర్ రెడ్డి, ఎర్రం రెడ్డి సురేష్ రెడ్డి, చిన్న, దేవరాయపల్లి ధనుంజయ, మునగాల వెంకట రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జక్కకామేశ్వరమ్మని పరామర్శించిన మాజీమంత్రి ప్రసన్న



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే జెకే రెడ్డి మాతృమూర్తి, వైసీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్రరెడ్డి అమ్మమ్మ అయిన జక్క కామేశ్వరమ్మని జగదేవిపేటలోని వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు, వైసీపీ రాష్ట్రఅధికార ప్రతినిధినల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, ఏపీఎల్డిఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి, వైసీపీ నియోజకవర్గ వైయస్సార్ టీయు అధ్యక్షులు బిరదవోలు రూప్ కుమార్ రెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు షేక్. షబ్బీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలి : బొమ్మిరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులను ఆదుకునేలా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు ప్రస్తుతం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏ పంట వేసినా రైతులు కూడా ఈ కష్టాల నుంచి బయటకు రాలేకపోతున్నారని, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి కోరారు. గత పంట సీజన్‌లో ధాన్యం విక్రయాలు చేసిన రైతులకు 48 గంటల్లో వారి అకౌంట్‌లో నగదు జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతకాలమైనా కొన్ని ప్రాంతాల్లో ఇంకా నగదు జమ చేయలేదని రైతులు చెబుతున్నారని, వారి అకౌంట్లలో ధాన్యం విక్రయాల నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వరిపంట సాగు చేస్తున్న రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని, 3లక్షల యూరియా బస్తాలు అవసరమైతే అందులో సగం కూడా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సరిపడా యూరియా బస్తాలు రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు రైతుల పరిస్థితి మరింత ఘోరంగా మారిందని, రోజురోజుకు సగటు ధర తగ్గిపోవడంతో ప్రతి బ్యారెన్‌కు లక్షల్లో నష్టపోయే పరిస్థితి ఉందని, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతులను ఆదుకునేందుకు మార్క్ ఫెడ్ ద్వారా అమ్మకాలు సాగించారని అన్నారు. దీని వల్ల రైతులకు ఎంతో ఉపశమనం పొందారని, అదేవిధంగా ప్రస్తుతం పొగాకు రైతులకు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ఇప్పటికే ధరలు లేక కాయలు పారబోసే పరిస్థితి ఉందన్నారు. వెంటనే మామిడి రైతులను ఆదుకోకపోతే పూర్తిస్థాయిలో నష్టపోతారని, కూటమి పాలకులు రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు.


## వైసీపీ రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీలుగా నియమితులైన రూరల్‌కు సంబంధించిన హంసకుమార్ రెడ్డి అలాగే నెల్లూరు సిటీకి చెందిన కె.బాలకృష్ణారెడ్డిని వైఎస్ఆర్సిపి నేతలు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీకి అంకితభావంతో పని చేస్తామని అలాగే పార్టీ పురోగభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. తమకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి, ఆనం విజయకుమార్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియసుకున్నారు.

# ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి

▸ సెలవుల్లో 400 కర్మయోగి కోర్సులు ▸ జాతీయస్థాయిలో 10వ ర్యాంకు
▸ బడి నిద్ర, మార్నింగ్ స్టార్ కార్యక్రమాలతో గుర్తింపు



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాక పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతూ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలుస్తూ ఊరు మెప్పు పొందుతున్నారు ఉమ్మడి కావలి డివిజన్ చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి. ఆయన అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలకు రెండేళ్ల క్రితం బదిలీ పై వెళ్లారు. పాఠశాలే గుడిగా, విద్యార్థులే దైవంగా భావిస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనకబడిన విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. సెలవులలోనూ విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేసి గతేడాది 'పది' ఫలితాల్లో పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేశారు. విద్యార్థుల కెరీర్‌కు సంబంధించి విలువైన సలహాలు, సూచనలు ఇస్తూ వారికి మంచి నేస్తంగా ముందుండి నడిపిస్తున్నారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ముందు 'బడినిద్ర' పేరుతో పదో తరగతి విద్యార్థులను వారం రోజులపాటు రాత్రి గం.10:30 వరకు పాఠశాలలోనే చదివించి పాఠశాల బెంచీలపైనే నిద్ర పోయారు. ఆ సమయంలో తల్లిదండ్రులే ఆయనకు భోజనం ఏర్పాట్లు చేయడం విశేషం. విద్యార్థులలో పరీక్షల పట్ల భయం, ఒత్తిడి పోగొట్టేందుకు పంచసూత్రాలతో కూడిన 'స్ఫూర్తిలేఖ' అందజేశారు. 23 మంది పదో తరగతి విద్యార్థులకు తనే పరీక్ష ఫీజు చెల్లించి శభాష్ అనిపించుకున్నారు. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు స్వాతంత్ర్య సమరయోధుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహిస్తుంటారు. తను నిత్య విద్యార్థిగా ఉండటమే కాక, విద్యార్థులలో దిన పత్రికలు చదవడం పట్ల అభిరుచిని కలిగిస్తూ పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థులచే వార్తలు రాయించి చదివిస్తున్నారు. ఈ రెండేళ్ల కాలంలో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన ఆయనను దేశ విదేశాల్లో స్థిరపడిన చిలకలమర్రి గ్రామస్తులు ఆరా తీసి అభినందిస్తుండడం చేస్తున్నారు. వేసవి సెలవుల్లో ఐగాట్ కర్మయోగి కోర్సులలో 413 పూర్తి చేసి జాతీయ స్థాయిలో 10వర్యాంకు కూడా సాధించారు. దీంతో చిలకలమర్రి గ్రామానికి, మండల విద్యాశాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు. పదవ తరగతి విద్యార్థులు తెల్లవారుజామునే నిద్రలేచేందుకు మార్నింగ్ స్టార్ అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు పరుస్తూ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కాకాణి పూజిత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలను వారు కొనియాడారు.

## యశస్విని పేదలకు వస్తు సామాగ్రి పంపిణీ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రోటరీ క్లబ్ మెంబర్ పేరూరి, శంకర్ వారి కుమార్తె యశస్విని ద్వారా కావలి పట్టణంలోని వెంగయ్య గారి పాలెం గిరిజన కాలనీ వాసులకు ఆదివారం వారికీ అవసరమైన నిత్యవసర వస్తువులైన దుప్పట్లు, ఆహారము తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పేరూరి శంకర్ మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాల్లో గతంలో ఎన్నో నిర్వహించామని, ఇప్పుడు కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని, రోటరీ క్లబ్ తరపున రానున్న రోజుల్లో మరి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏ.రమేష్‌రెడ్డి కార్యదర్శి జి.రమేష్ రెడ్డి, శంకర్ కుటుంబ సభ్యులు గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎండకు ఎండాలి.. వానకు తడవాలి.. అప్పుడే బస్సు ఎక్కాలి

## ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ ప్రయాణికులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎండకు ఎండాలి.. వానకు తడవాలి.. అప్పుడే ఆర్టీసీ ఎక్కాలి ఇలాంటి దుస్థితిని ఆర్టీసీ ప్రయాణికుడు ఎదుర్కొంటున్నాడు. నెల్లూరు నగరంలోని విఆర్సి సెంటర్ వద్ద ఈ పరిస్థితి కనబడుతుంది. బాధలు పడుతున్న ప్రయాణికులు ముత్తుకూరు, తోటపల్లి గూడూరు, నెల్లూరు రూరల్, కోట, వాకాడు మండలాల ప్రజలు. వీరంతా ఆయా ప్రాంతాల నుంచి నెల్లూరుకు ఆర్టిసి బస్సుల్లో రాకపోకలు చేస్తున్నారు. ఆర్టీసీ సర్వీసులు బస్టాండ్ ప్రాంగణానికి వెళ్లకుండా విఆర్సి సెంటర్ వద్ద నిలిపివేస్తున్నారు. ఇక్కడ ప్రయాణికులకు తగిన మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నాయి. ఆర్టీసీ బస్టాండ్ లో పుష్కలంగా సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రయాణికులు ఇక్కడ బస్సులు అక్కడ పోవడం లేదు. దీంతో ప్రయాణికులైన వృద్ధులు, మహిళలు, వికలాంగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, చిన్నపిల్లలు అవస్థలు పడుతున్నారు. తీవ్రమైన ఎండకు తట్టుకోలేక రోడ్డుపైనే స్పృహ తప్పి పడిపోతున్నారు. వీఆర్సీ సెంటర్ ప్రాంతంలో గడియారం వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడం వల్ల ప్రయాణికులకు నీడ లేకుండా పోయింది. ఎండకి నిలబడి నిలబడి కాళ్లు నొప్పులు బీపీ షుగర్ ఉన్న వారు కింద పడిపోవడం, వర్షాకాలంలో తడుస్తూ రోడ్డుపైన ఉండడం లాంటి పరిస్థితి కనపడుతుంది. లగేజ్‌లు ఎక్కడ పెట్టుకోవాలి తెలియక అవస్థలు పడుతున్నారు. నెల్లూరు జిల్లాలో పాటు తిరుపతి జిల్లా ప్రజలు బాధలు పడుతున్నారు. రోడ్డుపైన బస్సుల కోసం వెయిటింగ్ చేస్తూ ఉంటే వచ్చే వాహనాలు ప్రమాదవశాత్తు గుద్దితే ప్రాణాలు పోతాయి అనే భయం ప్రయాణికుల్లో కలిగింది. దీనికి తోడు వీఆర్సీ సెంటర్ వద్ద మరుగుదొడ్లు కూడా అవకాశం లేదు. త్రాగేందుకు నీళ్లు లేవు. వెయిటింగ్ చేద్దామంటే సదుపాయం లేదు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు నడపాలని వివిధ గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

# గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 10న మెగా పీటీఎం 2.0



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) 2.0 కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొనాలని విద్యార్థులు తమ తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ మెగా పీటీఎంలో 2.28 కోట్ల మందికి పైగా పాల్గొని గిన్నిస్ రికార్డు నెలకొల్పే ప్రయత్నం జరుగుతుంది. పాఠశాలను సుందరంగా అలంకరించి పండుగ వాతావరణంలో ఈ మీటింగ్ జరగనుంది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర పురోగతి కార్డులను తల్లిదండ్రులకు అందించి చర్చిస్తారు. పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాల లోపాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు. విద్యార్థుల, పాఠశాలల విజయగాథలను ప్రశంసిస్తారు, కుటుంబ ఫోటో బూత్ ఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణ. అమ్మ పేరుతో మొక్క నాటడం కూడా నిర్వహిస్తారు. తల్లులకు రంగోలి వంటి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. విద్యార్థులు తమ తల్లుల పాదాలకు పువ్వులు సమర్పించి ఆశీర్వాదం తీసుకుంటారు. విద్యార్థుల, తల్లుల ప్రసంగాలు కూడా ఉంటాయి. హాజరైన వారిచే ప్రతిజ్ఞ కూడా చేయించాల్సి ఉంటుంది. హాజరైన అందరికీ మధ్యాహ్నం భోజనాలు ఉంటాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

# దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి ఇంటికి రేషన్ సరుకులను అందిస్తున్నట్లు జమ్మలపాలెం టీడీపీ గ్రామ నాయకులు మనోజ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని జమ్మలపాలెం రేషన్ షాప్ పరిధిలో దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులను అందించారు. ఈ సందర్భంగా సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి గతంలో మాదిరిగా అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికి సరుకులు అందాలనే లక్ష్యంతో కొత్త నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గతంలో రేషన్ సరుకులు తీసుకోవాలంటే ఎప్పుడు ఏ టైంకు రేషన్ బండి వస్తుందని తెలియక ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒకవేళ ఆరోజు రేషన్ బండి వచ్చిన సమయంలో సరుకులు తీసుకోకపోతే ఆ సరుకులు అందేవి కాదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ దుకాణం వద్దకు వెళ్లిన వివరాలు అందించి సరుకులు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అలాగే దివ్యాంగులు, వృద్ధులకు సరుకులను డోర్ డెలివరీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన సూచనలతో జలదంకి మండలంలో రేషన్ దుకాణాల యజమానులు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రజలకు వారు నచ్చిన సమయంలో వచ్చి సరుకులు తీసుకునే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఒకవేళ సరుగులు తీసుకోక పోయి ఉంటే వారికి దుకాణ యజమానులే ఫోన్ చేసి సరుకులు తీసుకునే విధంగా ఆదేశాలు వచ్చాయన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నేతలు అనాలోచితంగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. మంచి కార్యక్రమాన్ని మంచి చేసే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు.



## కంటేపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటాచలం మండలంలోని కంటేపల్లిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక నాయకులు ఆస్తోటి నాగరాజు, అట్ల మల్లి ఖార్జున్, దబ్బుగుంట సుధాకర్, షేక్ రఫీ, మలపాటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు

▶ టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచలబాబు యాదవ్



**నెల్లూరు/ వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని తెలియజేస్తున్నాను. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతున్నాయని ప్రతి కుటుంబంలో ఒకరికి 4వేల పెన్షన్ వస్తుందని మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని తల్లికి దీవెన పథకం ద్వారా మా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల రూపాయలు వారి తల్లుల ఖాతాలో జమ అయినాయని తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబును ప్రజలు అభినందిస్తున్నారని, వారి మోహాలలో ఆనందం స్పష్టంగా కనిపిస్తుందని, రాష్ట్రంలో అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని, ప్రజల నుంచి వస్తున్న స్పందన 2029 ఎన్నికల్లో కూడా ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడతారని వైసీపీ పార్టీ గల్లంతు కావడం తర్జుమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి. చంచల బాబు యాదవ్ తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం మంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధర కేంద్రంలో బోగోలు మండల టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహమద్ బాష మనవరాలు మైరా పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఎంఆర్ యువసేన అధ్యక్షుడు సమీ ఉల్లా పాల్గొన్నారు. ఆదరణ కేంద్రంలోని సభ్యులకు పుట్టినరోజు వేడుక సందర్భంగా భోజనాలు పళ్ళు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమీఉల్లా మాట్లాడుతూ.. టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ బాషా వారి కుటుంబ సభ్యులకి అల్లా దయ ఎల్ల వేళల ఉండాలని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మైరా తల్లితండ్రులు ఫిరోజ్ షన్ను, ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రిరావు, శ్రీధర్‌రావు సమీ మిత్రబృందం పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

▶ మరుపూరులో విషాదం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మరుపూరు గ్రామ ఎస్సీ కాలనీలో ఆదివారం విద్యుత్ షాక్‌తో కే.వంశీ (25)అనే యువకుడు మృతి చెందాడు. మృతుని తల్లి లక్ష్మమ్మ ఇంట్లో పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు వాషింగ్ మిషన్ వైరు తగలడంతో కేకలు వేసింది. గమనించిన కొడుకు అమ్మను కాపాడే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో స్థానికులు హుటాహుటిన వంశీని పొదలకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే వంశీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య,నెలల వయస్సు కలిగిన కుమారుడు ఉన్నారు. తల్లిని కాపాడి కొడుకు మృతి చెందడంతో మరుపూరు ఎస్సీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన

● ఏడాదిలో 80 శాతం హామీలు అమలు చేశాం ● ప్రజలతో మమేకం కండి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించండి ● కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం ● మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా 16 వేల 347 మంది టీచర్స్ రిక్రూట్ చేసుకుంటున్నాం ● మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు ● 'సుపరిపాలన తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** 'సుపరిపాలన తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన ఫలాల ప్రజలకు వివరించే స్ఫూర్తిదాయక కార్యక్రమమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. 'సుపరిపాలన తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల పంచాయతి పరిధిలోని నెహ్రూ నగర్ గిరిజన కాలని, ప్రగతి నగర్ ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె ఇంటింటికెళ్లి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులుతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలంలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్ళి చంద్రబాబు పరిపాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను మనం ప్రజలకి తెలియ చేయాలని కోరారు. ఐదేళ్లుగా అస్తవ్యస్తం అయిన పరిపాలనను చంద్రబాబు గాడిలో పెట్టి రాష్టాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకా 3 వేలున్న వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, మానవతా దృక్పధంతో దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి 6 వేలుకు పెంపు, మహిళకు ఉచితంగా 3 సిలెండర్లు, ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. విద్యాశాఖా మంత్రి లోకేష్ గారి సారధ్యంలో మెగా డిఎస్సి ద్వారా కొత్తగా 16వేల 347 మంది టీచర్స్ రిక్రూట్ చేసుకొని గతంలో నాలుగుగైదు క్లాసులకు ఒక టీచర్ విధానాన్ని రద్దు చేసి క్లాసుకు ఒక టీచర్ విధానం ప్రవేశ పెడుతున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక రేబాల పంచాయతి పరిధిలో దాదాపు 30 లక్షలతో వ్యయంతో నిర్మించిన సిసిరోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల టీడీపీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, సీనియర్ టీడీపీ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణ నెల్లూరు రమణారెడ్డిలతో పాటు బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## యాచకుల పిల్లలు బడిబాట పట్టేలా చర్యలు తీసుకోవాలని : మంత్రి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక విద్యకు దూరంగా.. రోడ్డు పక్కన యాచకులుగా ఉంటూ.. కాలం గడుపుతున్న చిన్నారులను గుర్తించి.. వారిని పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం ఆదేశించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో బడికి వెళ్లకుండా తల్లిదండ్రులతో యాచక వృత్తిని కొనసాగిస్తున్న వారిని గుర్తించాలని సచివాలయ సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చదువు ప్రాధాన్యతను వారికి వివరించి.. స్కూల్లో చేర్పించాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఇవాల్టి నుంచి సిటీ నియోజకవర్గంలో బడిఈడు పిల్లలు బడికి వెళ్లేలా చూడాలన్నారు. బాల కార్మికులను సైతం గుర్తించాలని ఆదేశించారు. బడికి వెళ్లకుండా రోడ్డు పక్కన యాచకులుగా ఉంటున్న చిన్నారులకు ప్రభుత్వం



అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని.. వారిని బడికి పంపే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.

## ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాల్లో పర్వతరెడ్డి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట శ్రీ ధర్మరాజు స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు మంగళ వాయిద్యాలుతో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి స్వాగతం పలికారు. అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు సాదా గోపి ఉభయం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చప్పర ఉత్సవంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నెల్లూరు జిల్లా ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మరాజు స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



## శ్రీవారి శయన అలంకార దర్శనం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారికి ఉదయం 6 గంటలకు సుప్రభాతం, 6:30 గంటలకు పంచకలస స్నపనం (ఉత్సవ మూర్తి), 7 గంటలకు బాలభోగం, శ్రీ విష్ణు సహస్రనామార్చన,7:30 గంటలకు మంగళాశాసనం, 8 గంటలకు శ్రీవారి దర్శనం (తొలి ఏకాదశి సందర్భముగా శయన అలంకారం), తీర్థ ప్రసాద గోష్టి. మధ్యాహ్నం 12 గంటలకు రాజ భోగం, మంగళాశాసనం నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు సాయంత్రం 5:30 గంటలకు శ్రీవారి దర్శనం, రాత్రి 7:30 గంటలకు నైవేద్యం, 8:30 గంటలకు నిత్యహెూమం, 9 గంటలకు పవలింపుసేవ నిర్వహించారు. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.



సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## రంగడికి తొలిఏకాదశి పూజలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం 8.30 గంటలకు శ్రీ రంగనాథ స్వామి వారికి 108 లీటర్ల పాల తో తిరుమంజనం, సాయంత్రం బంగారు గరుడసేవ పేట ఉత్సవం జరిగింది. ఈ వేడుకకు భక్తులు విశేషంగా పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు దేవస్థానం సిబ్బంది అందజేశారు.



## మూలస్థానేశ్వరుని సన్నిధిలో తొలిఏకాదశి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం తొలిఏకాదశి సందర్భంగా దేవస్థానం నందు రాత్రి 7గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల నగరోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా శ్రీ పల్లం విజయకుమార్ రెడ్డి వసంతమ్మ వ్యవహరించారని కార్య నిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.



## ఉత్సవాల్లో భాగంగా విరాట్ పర్వం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం చప్పర ఉత్సవం ఘనంగా నిర్వించారు. రాత్రి విరాట్ పర్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు వారి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

